# మార్పుకి మరో దారి

జాగర్లమూడి కుసుమ




"సరేలేవే! ముండా డబ్బుతే నే వెళ్ళాలి" మామూలుగా అడిగాడు కామయ్య. సుశీల 'ఇవ్వాలా? వద్దా'న్న సందిగ్ధతలో జానికమ్మ అందుకొన్నది, "వద్దు సుశీలా, ఇవ్వొద్దే అమ్మా."

ఏయ్. నీక్కాదు చెప్పేది" భార్యకేసి చూస్తూ గుడ్లురిమాడు కామయ్య. "ఎందుకా డబ్బు?" భార్య మాటకి కామయ్య బిగ్గరగా నవ్వాడు. 'డబ్బెందు కంటావేమిటే పిచ్చి ముండా. అది లేనిది మనిషికి క్షణం గడవదు."

'అదేమో కానీ, త్రాగంది..." భార్య మాటని మధ్యలోనే తృంచాడు కామయ్య. "ఆ మాటంటేనే పండ్లు రాల్తాయి" పిడికిలి బిగించాడు.

ఔను ఎందుకు రాలవు మరి! త్రాగుడు నేర్చి నందనవంటి సంసారాన్ని పచ్చడి చేశావు. మిగిలి వున్న రెండెకరాల పొలముతో పిల్లలు గంజినీళ్ళన్నా త్రాక్కుండా పేకాటఖర్చుకి తాకట్టు పెట్టుకున్నావు. యింకేం మిగిలిందనీ?- ఆ మాష్టారిచ్చిన అద్దె డబ్బుమీద కన్ను పడిందా? చంద్రాన్ని చూడు. చిల్లులుపడ్డ గుడ్డలతో రోజూ బడికి వెడుతుంటే సిగ్గనిపించటంలేదూ జానికమ్మ గొంతు పూడ్చుకపోయింది. ఆమె కన్నుల్లో నీరు నిండుకొన్నది.

'ఊరుకోవే అమ్మా! మనకున్న ఈ గొడవ ఎప్పటిదేగా. ఆ మాష్టారొచ్చే వేళ్ళయింది. వింటే నవ్వగలరు" సుశీల ఎంత చిన్నగా ఆ మాటలన్నప్పటికి అప్పుడే 'షైర్' ముగించుకొని వాకిలిముందు కొచ్చిన శంకరానికి ఆ మాటలు వినిపించక పోలేదు.

వారం రోజుల క్రితమే ఆ ఊరికి ప్రమోషన్ రీత్యా ట్రాన్స్‌ఫరయి వచ్చాడు శంకరం ఉద్యోగములో జాయిన్ అయి సాయంత్రం హెడ్ మాష్టర్ గారిని తీసుకొని ఇంటి కొరకు అన్వేషణ జరుపుతున్నప్పుడు కామయ్య ఎదురుపడి తనింటికి తీసు కెళ్ళాడు.

అది పూరిల్లు, ముందు - వెనుకా ఖాళీస్థలం వున్నది మధ్యహాలు. వంటకి ఇంటి వెనుకచూరు దింపి చిన్నగది ఏర్పాటు చేశారు. ముందు వసార నానుకొని వున్న గదికి పది గజాల దూరములోబావి వున్నది. తనొక్కడు. వుండటానికి ఆ గది చాలని పించింది శంకరానికి. అద్దె కుదుర్చుకొని తెల్లవారి సాయంత్రం సామానుతో వచ్చి దిగాడు.

మొదట వారం రోజులు, శంకరానికి బెరుకు బెరుకుగా గడిచాయి. ఉదయం. వంట చేసుకొని స్కూల్‌కి వెళ్ళేవాడు, మధ్యాహ్నం వచ్చి భోజనం ముగించే సరికి స్కూల్ టైమయ్యేది సాయంత్రం 'టీ' త్రాగాక సరదాగా ఊరి బయటికి వెళ్ళేవాడు. రోజుటి మాదిరిగనే ఆ రోజూ వెళ్ళొచ్చే సరికి ఈ మాటలు వినిపించి అప్రయత్నముగా నిలుచుండి పోయాడు.

"ఎవరే నవ్వేది! ఎందుకే నవ్వేది?" ఇంటి కప్పు ఎగిరి పోయేలా అరిచాడు కామయ్య. శంకరం గతుక్కుమన్నాడు. 'ఏంమనిషి కామయ్య. ఎందుకలా గొంతు చించుకోవటం?' సుశీల ఏం మాట్లాడలేదు.

"త్వరగా ఇవ్వు" ఒక అడుగు ముందుకి వేశాడు కామయ్య. సుశీల తటపటాయిస్తూ తల్లి కేసి చూచింది.

"ఇవ్వకమ్మా" జానికమ్మ అడ్డుపడింది.

"సుశీలా" గొంతు చించుకున్నాడు కామయ్య.

"నువ్వు అరచినా కరచినా సరి. డబ్బు ముట్టదు రాదు" ఖచ్చితంగా అన్నది జానికమ్మ.

"ఏమిటీ! డబ్బు ఇవ్వొద్దంటావా ముండా".

జానికమ్మ సిగ అందుకొన్నాడు కామయ్య చంద్రం బిగ్గరగా ఏడ్పు మొదలు పెట్టాడు. సుశీల తల్లిదండ్రి మధ్యకి వచ్చి తల్లి సిగ విడిపించటానికి ప్రయత్నించ సాగింది, అంతవరకు మంచములో ఆదమరచినిద్రపోతున్నచిన్నపిల్లవాడు ఉలిక్కిపడి లేచి గొంతు ఎత్తాడు. కామయ్య పండ్లు కర కర లాడిస్తూ పిడికిలి బిగించి చెయ్యి పైకి ఎత్తాడు. ఆ హృదయవిదారక దృశ్యం శంకరాన్ని కదిలించింది. క్షణాలమీద జరగబోయే దృశ్యం అతని గుండెల్ని "దడదడ" లాడించింది. శంకరం పరుగున వెళ్ళి ఎత్తిన కామయ్య చెయ్యి పట్టుకొన్నాడు. కామయ్య వెనుతిరిగి - "ఎవరూ?" అన్న మాటతో 'గఫ్' మని వాసన శంకరం ముక్కు పుటాల్ని ఎగర గొట్టింది. "నేను మాష్టర్ని" తల త్రిప్పుకొని అన్నాడు శంకరం. ఆమాట అన్నాడే కానీ అతని గుండెల్లో బన్నురాయి పడింది త్రాగిన విషాలో కామయ్య తన మీద తిరగబడితే!

'మీరా మాష్టారూ? రండి" మురళీ కూర్చొని ఏడుస్తున్న నులక మంచము వద్దకు తీసుకొనిపోయి శంకరం రెండు భుజములు పట్టి నొక్కి కూర్చొన బెట్టాడు. అప్పటిగ్గాని శంకరం హృదయం కొంత శాంతించలేదు. కామయ్య గొంతు తగ్గించి, అన్నాడు: 'చూడండి మాష్టారూ, భర్త మాటని కాదని భార్య మాట్లాడుతుందా? అసలు ఎదురు మాట్లాడవచ్చునా? త్రాగుతాను. తందనాలాడుతూ ఎగురుతాను. మధ్య దానికెందుకు చెప్పండి"

శంకరానికి తక్షణ ఏం జవాబుచెప్పాలో తెలియలేదు విషయం గ్రహించలేని స్థితిలోవున్న కామయ్యకి ఏం చెప్పినా నచ్చదు. అతనికి ముందు డబ్బుకావాలి డబ్బు ఇస్తూ చెప్పితే వింటాడు. డబ్బు చేతిలో పడితరువాత అతడు చెప్పినట్లు ఇతరులు వినాలి. నిజానికి ఏం చెప్పటానికి ఇది సమయం కాదు. శంకరం ఐదురూపాయిల నోటుతీసి కామయ్య కిచ్చాడు.

"ప్రస్తుత అవసరాన్ని గట్టెక్కించు కొనండి.

కామయ్య శంకరం ముఖములోనికి సూటిగా చూశాడు. కామయ్య కళ్ళు అగ్గి గుండల్లా ఎర్రగా మండుతున్నాయి. దీపపుకాంతిని భరించలేకనేమో రెప్పలు పడిలేస్తున్నాయి.

"ఊరకనా? తల విలువుగా ఊపాడు కామయ్య.

"లేదు"

"మరి?"

"వచ్చేనెల అద్దెలో మినహాయించుకొంటాను"

"సరి" కామయ్య ఏం మాట్లాడలేదు. ఐదు రూపాయలనోటు తీసుకొని చరచర మెట్లుదిగి బయటికెళ్ళిపోయాడు.

"ఎందుకిచ్చారు మాష్టారూ" తలత్రిప్పి జానికమ్మ వేపు చూశాడు శంకరం. గోడ ఆనుకొని కూర్చొని వున్నది జానికమ్మ. చెల్లాచెదురుగా వడ్డ జుట్టుల మధ్య జానికమ్మ ముఖం వికృతంగా వున్నది. బరువుగా వెలుగుతున్న ఆమె కన్నుల్లోంచి జారిన కన్నీరు చెక్కిళ్ళమీద పడి చారలు కట్టటం మసగ్గా కనిపిస్తున్నది. సుశీల తల్లికి దగ్గరగా ముంచొని తలదించుకొని వున్నది.

"చెప్పాను కదండీ! అద్దెలో మినహాయించు కొంటానని" శంకరం పొడిగా అని మెట్లుదిగాడు.

శంకరం భోజనంచేసి పక్కమీద పడుకొన్నాడు. అతనికి ఎంతకూ నిద్ర పట్టలేదు. ఎంతసేపు చెయ్యెత్తి పిలిచినా కామయ్యరూపమే కన్నులముందు తిరగసాగింది.

* * *

ఉదయం లేచిందిమొదలు జానికమ్మ కూలిపనికి వెళ్ళేది. మొదట పరువుగా బ్రతికి సంసారము చెడటముతో ఆమెకి కూలికి వెళ్ళటమంటే ప్రాణం మీద కొచ్చేది.

అభిమానం, ఆత్మగౌరవం గాయపడి గిలగిల్లా డేది. తనకోరకు కాకపోయినా పిల్లల కొరకైనా చేయక తప్పందికాదని నిశ్చయించుకొన్నది జానికమ్మ. చీకటితో లేచిన సుశీల ఇంటిపనులు చూచుకొని చంద్రాన్ని బడికిపంపి అన్నం తీసికొని తల్లికి సహాయంగా వెళ్ళేది. ఇల్లుచేరిన తరువాత ఇద్దరుకలిసి సాయంత్రం వంటపని చూచుకొనేవారు.

నాలుగురోజుల తరువాత కూడా చంద్రం కొత్త బట్టలు ధరించకపోయేసరికి శంకరం అడిగాడు. "యింకా కొత్తబట్టలు ధరించలేదేం?" చంద్రం తల దించుకున్నాడు.

"మాట్లాడవేం చంద్రం?"

"తెల్లవారి ఆశబ్బు మానాన్న తీసుకుపోయాడు" మెల్లగా దీనత్వం ఉట్టిపడేలా అన్నాడు చంద్రం.

శంకరానికి కొత్త బాధ అనిపించింది. ఎర్రగా, బొద్దుగా, ముద్దొస్తున్న చంద్రాన్ని దగ్గరికి తీసుకొని ప్రేమగా తలనిమిరాడు శంకరం. చంద్రం తెలివైన కుర్రాడు. మంచిపోషణ, శిక్షణవుంటే అట్టే పైకి రాగలడు. తండ్రి ఆనాటి రాత్రి ప్రవర్తనకి ఎంత బాధపడ్డాడో! వాడి లేతహృదయం ఏమని ముద్రించుకున్నదో!!

"మా నాన్న మంచివాడుకాదు మాష్టారూ" తండ్రిపట్ల వాడు ఏర్పరచుకొన్న అభిప్రాయానికి శంకరం నొచ్చుకున్నాడు. "తప్పు. పెద్దవాళ్ళనలా అనకూడదు" ఆ అభిప్రాయం చెరపాలన్న ప్రయత్నంకొద్ది అన్నాడు శంకరం.

శంకరం అన్నమాటకి చంద్రం చటుక్కున తల ఎత్తి చూస్తూ "త్రాగివచ్చి ఎప్పుడూ మా అమ్మపై అలానే ప్రవర్తిస్తాడు మాష్టారూ" ఆ మాట అంటూండే వాడిగొంతు కొద్దిగా జీరబోయింది. లీలగా కన్నుల్లో నీరు నిలిచింది. తల్లిదండ్రుల ప్రవర్తన్ని పిల్లలెంత నిశితంగా పరిశీలిస్తారో ఆ క్షణములో శంకరానికి అర్థమైంది. ప్రస్తావన్ని అంతటితో త్రుంచి చంద్రాన్ని తీసుకెళ్ళి రెండు జతల బట్టలుపట్టించాడు శంకరం.

తెల్లవారి జానికమ్మ ఆ విషయం అడిగింది. అద్దెలో చూచుకొంటానని చెప్పాడు శంకరం. ఇప్పటికే ఆర్నెల్లకి పైగా అద్దె ముట్టింది మాష్టారూ ఆమె విడిచిన నిట్టూర్పులో బాధతో కూడిన బరువు ధ్వనించింది. శంకరం ఏం మాట్లాడ కుండా స్కూల్‌కి వెళ్ళాడు.

ఆ రోజు స్కూల్ వదిలాక హెడ్‌మాష్టర్ గారు అన్నారు.

మీకు తెలియదు మాష్టారూ! కామయ్య అంత మంచి వ్యక్తికాదు యీ ఊరి వాళ్ళకి ఆయనపట ఎవరికీ సదభిప్రాయంలేదు. అతనికి ఎన్నిదురభ్యాసా లున్నాయని? త్రాగుడు... పేకాట ..ఒక టేమిటి ఛీ... ఛీ... ఆరోజే మీకు ఆ ఇంట్లో దూరొద్దని చెప్పాలని పించింది. కాని, కామయ్య ప్రక్కనే వున్నాడు. తెల్లవారి... కామయ్యకి నా మీద అనుమాన మేస్తుందని ఊరికుండి పోయాను. అప్పుడు ఎవరింట్లో కాళీ వున్నది తెలియదు ఇప్పుడు మా పక్కింట్లో ఖాళీవున్నది. చేరి పొండిమాష్టారూ.

కామయ్య ప్రవర్తన గురించి ఒకరిద్దరు అని వుంట్సు ఇదివరికే శంకరంతో అనకపోలేదు. కానీ, కామయ్య ఇంట్లోకి దూరి నెలరోజులన్నా గడువ లేదు. పైగా అద్దె ఆర్నెల్లకి ముట్టింది. అయినా అతని ప్రవర్తనతో తనకు నష్టమేముంది? ఒకవేళ తనకు నష్టం కలిగితే అప్పుడు వేరొక ఇల్లు చూచు కొనవచ్చు. ఈ విషయమే వారితోనూ హెడ్ మాస్టర్ గారితోనూ అన్నాడు. హెడ్‌మాస్టర్ గారు ఏం మాట్లాడలేదు. "మీ ఇష్టం" అంటూ ముక్త సరిగా ముగించాడు.

రోజులు గడుస్తున్నాయి. పట్టుమని కామయ్య పదిరోజుల ఇంటి పట్టున వుండగా శంకరం చూడ లేదు. వున్న ఒకటి. రెండు రోజుల ఇంటిని రణ భూమిగా మార్చేవాడు. పిల్లల్ని దక్కరికి తీసుకొనే విషయం అటుంచి వాళ్ళ మాటలకి పెడర్థాలు తీసి తయ్యానికి కాలుదువ్వే వాడు. జానికమ్మ ఎంత విగ్రహించుకొన్నప్పటికీ పిల్లల విషయంవ స్తేచాలు. విధిగా జోక్యంకల్పించు కొనేది. అప్పుడే కామయ్య అగ్గిమీద గుగ్గిలంలా మండిపడేవాడు.

"నేను ఇంటి కొస్తే చాలు దీనికికళ్ళ మంట" అక్కసుగా అనేవాడు.

"నాకేం కాదు. పిల్లల్ని చూస్తే నీకే కళ్ళ మంట"


"వాళ్ళు నా బిడ్డలు కాదా?"

"అయ్యో! రాత, ఆ మాత్రం జ్ఞానమే వుంటే

[10 వ పేజీ తరువాయి]

నేలమీద ఎండి. చిన్న చిన్న కణాలుగా పగిలి తేలికవడంచేత, గాలిలో ఎగిరిపోతూ ఉంటుంది. అలాటి గాలిని పీల్చినపుడు ఆ కణాలు ఊపిరి తిత్తుల్లో ప్రవేశించి, ఆ రోగాన్ని కలుగజేస్తాయి.

2. ఉమ్మి వేయక. దగ్గక ఉండే మానవుడు ఉండడు. ఉమ్మినపుడు, తుమ్మినపుడు, దగ్గినపుడు వెలువడే తుంపరలు సూక్ష్మజీవులను మోసి



కొని గాలిలో ప్రయాణం చేస్తుంటాయి. అలాటి గాలి పీల్చినపుడు, సూక్ష్మజీవులు శరీరంలోకి ప్రవేశించి రోగాల్ని కలుగజేస్తాయి.

ఈ తుంపరలు గాలిలో రెండు లేక మూడు అడుగుల దూరంవరకు ప్రయాణం చేయగలవు. కొన్ని తుంపరలు 300 అడుగుల ఎత్తు వరకు ఎగురగలవు.

## గాలిచే వ్యాపకాలయ్యే రోగాలు

1. ఊపిరితిత్తుల క్షయ.
2. గుండె పడిశెము.
3. కోరింతదగ్గు మొదలైనవి.

అరికట్టే విధానము:—ప్రకృతి మానవుని శ్రేయోభిలాషి. ప్రకృతే గనుక అడ్డుపడకుండా వుంటే, గాలివాహకరోగములు ఇప్పటికే మానవాళిని తుడిచిపెట్టి వుండేవి. సూర్యరశ్మికి గాలియందలి సూక్ష్మజీవులు పెంపొందలేవు. వాటిసంఖ్య క్షీణిస్తుంది.

1. వెలుతురు గాలి స్వేచ్ఛగా విహరించేటట్లు గృహాలను విశాలంగా కట్టుకోవాలి. మంచిగాలి వెలుతురు సూక్ష్మజీవుల్ని పెంపొందనీయవు.

2. క్షయచేత బాధపడురోగి యిష్టమువచ్చిన చోట ఉమ్మివేసి ఆ వుమ్మినంతయు తిగులబెట్టాలి.

3. రోగులు తుమ్మునపుడు దగ్గునపుడు తుంపరలు గాలిలో ప్రవేశింపకుండా, గుడ్డనడము పెట్టుకొని దగ్గుట తుమ్ముట మంచిది.

4. మలినపుగాలి పీల్చునపుడు. గాలి వ్యాపక రోగుల దగ్గరకు వెళ్ళునపుడు, ముక్కునకు రక్షణ గుడ్డ కట్టుకొని వెళ్ళడంమంచిది.

[సశేషం]

# మానవత్వం ప్రశ్నించింది ?

— బొల్లిముంత నాగేశ్వరరావు

వైట్ హౌస్‌లో మానవత ప్రశ్నించింది!
నిర్భయంగా - నిబ్బరంగా
కర్కశం ఉక్కుపొరలు కదిలేట్టు
వినూత్న సంచలనం అంతటా మొదిలేట్టు -
మారణ హోమాన్ని ఆపమని
మరీ మరీ ప్రశ్నించింది!!
మిస్ కెరెలో ఫేరసీ ప్రశ్నించింది!
'మానవుల మీదా - మంచితనం మీదా -
పశువుల మీదా పచ్చగడ్డి మీదా సాగే -
పాశవికత్వాన్ని పరిసమాప్తి చేయమంది!
ప్రార్థించే దేవాలయంలో ప్రభు జీసస్
ఉన్నాడన్న నమ్మకం ఉన్నప్పుడు
మానవత్వం మీద 'బాంబింగ్' వేసే
మార్మికత్వాని కర్థం వెదుక్కోమంది!'
వైట్‌హౌస్ తెల్లభూతం ఒక్కసారి కంపించింది!
మిస్ కెరలో ఫేరసిని బయటికి పంపించింది!
సగర్వంగా బయటికొచ్చిన ఫేరసి
సర్వత్రా సంచలనం కోసమే నే ప్రశ్నించానంది!
ప్రేమానురాగాల ప్రతిబింబం ఫేరసీ!
సాహసత్వానికి సమదర్పణం ఫేరసీ!
మంచితనానికి మారుపేరు ఫేరసీ!
మూర్తీభవించిన మానవత ఫేరసీ!
నేటి అమెరికన్ సమాజంలో
మొదటిసారే లెక్కించవలసిన మనిషి ఫేరసీ!

(అంకితం - ఫేరసీకి)

ఈ సంసారం ఇలా వుండేదుస్తుందా· నా బిడ్డ లిలాబతకాల్సిన గతి పడుతుందా?" కళ్ళనీళ్ళనింపుకొంటుంది జానకమ్మ. దానితో కామయ్య రెచ్చిపోతాడు. ఇద్దరికీ మాటామాటా పెరుగుతుంది. తన్ను తాను మరచిపోయి చేయి చేసుకొంటాడు. కామయ్య

పదిరోజుల తరువాత ఇంటికొచ్చాడు కామయ్య. ఈ పది రోజులు ఇల్లెంతో ప్రశాంతంగా వున్నది. డబ్బు చేతిలో వుంటే కామయ్యకి ఏనుగంత బలం. ఎన్ని రోజులైనా ఆరుమైళ్ళ దూరములో వున్న బస్తీలో పేకాడుతూ కాలం గడుపుతాడు. డబ్బు అయిపోగానే దేవురించిన ముఖముతో కాళ్ళీడ్చుకొంటూ ఇల్లు చేరుతాడు. ఇల్లు చేరిన నాటినుంచి కామయ్యకి డబ్బు కూర్చుకోవటం ఎట్లాగనే ఆలోచన చేస్తాడు. వచ్చినరోజు కామయ్య మామూలుగా గడిపాడు. ఆ రోజు ఏ రగడా లేకపోవటము జానకమ్మతోపాటు పిల్లలని కాస్తంత విస్మయాన్ని కలిగించింది

తెల్లవారి ఆదివారం. శంకరం కాస్త ఆలస్యంగా నిద్ర లేచాడు. పండ్లపుల్ల నోటిలో వేసుకొని బావి వద్దకి వెళ్ళాడు. చంద్రం బావినుంచి నీళ్ళు తోడుతూ సుశీల బుంగలు నింపుతున్నది. కామయ్య ఇంటిలోనుండి బావి వద్దకు వస్తూనే." ఒరేయ్ చంద్రం ఇంకా ఇక్కడే వున్నావా? త్వరగా వెళ్ళు నాయుడుగారింటికి. సుశీల తోడుతుందిలే" చంద్రం నీళ్ళు తోడటం ఆపాడు కామయ్య. కామయ్య మాట విని జానకమ్మ బావి వద్దకు వచ్చింది.

"ఏమిటీ అంటున్నది?"

"యింకేముంది అదే!"

"అదేం వీలుపడదు." తల అడ్డంగా ఊపింది జానకమ్మ.

"ఏం" కనుబొమ్మలు ఎగురవేశాడు కామయ్య.

"ఇల్లు గుల్ల చేసింది చాలక, యింకా పిల్లల్నెందుకు పాడుచేస్తావు? నా ప్రాణం వుండగా అలా జరగటానికి వీల్లేదు." గుండెపై చేయివేసి అన్నది జానకమ్మ."

"బ్రతకటానికి ఏ పనైనా చేసికొనవచ్చు."

"ఆ మాటలేం నాకు తెలియవు."

"మరి, నీకేమిటి తెలిసేది?" తల ఎగురవేస్తూ ఒక అడుగు ముందుకి వేశాడు కామయ్య.

"చదువు చెప్పించటం."

కామయ్య పెద్దపెట్టున హేళనగా నవ్వాడు.

"తినటానికి తిండిలేదు. కట్టుకోవటానికి సరైన బట్టలేదు. చదివిస్తుందట పాపం; ఇంట్లో ధన ధాన్య రాసులు కుప్పపడి మూల్గుతున్నాయని".

"ఔను. ఎందుకుంటుంది తిండి. కట్టుకోటానికి బట్ట. పనిచేయటం చేతగాక సోమరితనానికి మరిగి చెడు అలవాట్లకి లోనై వచ్చిటి సంసారంలో చిచ్చు పెట్టావు. ఆకలి చిచ్చు రగిలించావు. యింకా చాలక వాళ్ళ బ్రతుకుల్ని అమ్ముకుని తాగి తందనాలాడుదామనుకొంటున్నావా? ఎన్నటికీ జరగదు. నా బొందిలో ప్రాణం వుండగా అలా జరగనివ్వను. ఇల్లు తాకట్టు పెట్టయినాసరే. పొలం తెగనమ్మైనా సరే నా బిడ్డల్ని చదివించుకొంటాను. కడుపు నిండ తినటానికి కరువైన నాబిడ్డల్ని కంటికి వెలుగునిచ్చే చదువుకి మాత్రం దూరం చేయను" నిశ్చయంగా అన్నది జానకమ్మ.

"అయిందా నీ ఉపన్యాసం. వినటానికి యిక నాకు ఓపికూడా లేదు" జానకమ్మ వేపునుంచి తలత్రిప్పి - "రారా చంద్రం" చంద్రం చేయిపట్టుకొన్నాడు. చంద్రం వాణికిపోయాడు. అదురుతున్న పెదవులతో మెల్లగా "అమ్మా...అమ్మా..." గొణుగుతూ తల్లి కేసి చూచాడు. జానకమ్మకి ఎక్కడలేని కోపంవచ్చింది.

"చెప్పేది నీకాదు. మనిషివా? పశువ్వా?? నేను బ్రతికుండగా నాబిడ్డలకింకా అంతగతిపట్టలేదు జానకమ్మ చంద్రం రెండవచేయి పట్టుకొన్నది.

"ఏమిటే కూశావ్ కూత చెయ్యెత్తాడు కామయ్య. నీళ్ళుతోడడం ఆపి వంటింటిలోనికి వెళ్ళి అప్పుడే బయటికొచ్చిన సుశీల. "నాన్నా" అంటూ అరచింది. కామయ్య సుశీలవేపు ఒక్కక్షణంచూచి ఎత్తినచేయి దించాడు. శంకరానికి అక్కడవుండ బుద్ధికాలేదు. నోటిలోనిపుల్ల గిరాటేసి ముందుకి నడిచాడు. వెనుక పెద్దపెట్టున రోదన వినిపించింది. వెనుతిరిగి చూచాడు శంకరం. గిలగిల్లాడుతున్న

[మిగతా 45 వ పేజీలో]


మీకు సంతానం లేదా



మా సలహా సంప్రదింపులచే, భారతదేశములో పలు ప్రాంతముల సోదరీమణులు సంతానవతులయి పంపిన యోగ్యతాపత్రములు గలవు.

ఉచిత - సలహా - వివరములకు

శ్రీ నాగార్జున మూలికా కుటీరం,
రైల్వే స్టేషన్ వద్ద, రామాలయం వీధి.
తెనాలి - 2.

# మార్పుకి మరోదారి

[13 వ పేజీ తరువాయి]

చంద్రంజుట్టుపట్టుకొని కామయ్య ఈడ్చుకవస్తుంటే, చంద్రం రెండవచేయి పట్టుకొని లాగివడుతూ జానకమ్మ ఏడుస్తుంది "అయ్యో! నాబిడ్డకి అన్యాయం చేయకు. పాలేరుగావుంచి వాడి పండంటిజీవితాన్ని పాడుచేయకు. నాబిడ్డల్ని పశువుల్ని చేయకు. నీకాళ్ళు పట్టుకొంటాను. పుణ్యముంటుంది. చంద్రాన్ని వదిలేయ్" జానకమ్మ తలబాదుకొన సాగింది. ఏంచేయలేని స్థితిలో ఏడుస్తూ నుంచొన్నది సుశీల. శంకరం హృదయం బాధగా మూల్గింది. ఆక్షణములో కామయ్యని నాలుగు ఉతకాలనిపించింది. ఉద్రేకం అతని యువకరక్తములో పరుగుతీసింది. ఆవేశం నర నరాల్ని పటపట త్రెంపింది. పిడికిలిబిగించి వెనుతిరిగి అడుగుముందుకి వేశాడు.

ఆవేశం అనర్ధాలకి దారితీస్తుంది. యోచన లేకుండా పనిచేస్తే పరిస్థితి యింకా విషమించవచ్చు. తాను ఎక్కడనుంచో ఉద్యోగరీత్యా వచ్చినవాడు. కోపాన్ని పెంచుకొని వాళ్ళ కుటుంబ విషయములో తల దూర్చటం అంత మంచిది కాదేమో! ఆగిపోయాడే కానీ అతని హృదయం ఆరాటపెట్టసాగింది. ఉద్రేకాన్ని అణచిపెట్టుకొని సహనాన్ని తెచ్చుకొని కామయ్య చేతిలోనుంచి చంద్రాన్ని విడిపించాడు.

"మాష్టారూ" కామయ్యకళ్ళు భగ్గున మండాయి.

"క్షమించండి కామయ్యగారు. మీ కుటుంబంలోని విషయంలో జోక్యం కల్పించుకొన్నందుకు. మీరు మీ కోపాన్ని నిగ్రహించుకొని శాంతంగా వింటారంటే నాదొక చిన్నమాట'

"ఏమిటి?"

"చంద్రం తెలివైన కుర్రాడు. అవకాశాలు కల్పిస్తే ముమ్ముందు పైకి రాగల్గినవాడు. మనం ఆర్థిక ఇబ్బందులకి లోనై వాళ్ళబ్రతుకుల్ని పాడుచెయ్యొద్దు. మన అవసరాల దృష్ట్యా వాళ్ళ లేత జీవితం మరోలా మలుపుత్రిప్పొద్దు. పెద్దవాళ్ళం మనమే సంసారములో సంభవించే ఒడుదుడుకులని సవరించుకొంటూ వాళ్ళ జీవితాలని వెలిగించటానికి ప్రయత్నించాలి కానీ, చిన్న కారణాల దృష్ట్యా వాళ్ళ బ్రతుకుల్ని చీకటిచెయ్యొద్దు" అంటూ చిన్న ఉపన్యాసం యిచ్చాడేకానీ తిరుగు జవాబు కామయ్య ఏమిస్తాడోనని భయపడ్డాడు శంకరం. కామయ్య పెళుసుగా మాట్లాడలేదు కానీ విసుగ్గా అన్నాడు. "ఏం చేయమంటారు మాష్టారూ! నా ఒక్కడితో సంసారం గడిచేలా లేదు." కామయ్య ఎంతో ప్రయాసపడి సంసారాన్ని ఈడ్చుకొస్తున్న వాడికిమల్లె మాట్లాడేసరికి శంకరానికి కాస్త కోపం వచ్చింది. అయినప్పటికీ తమాయించుకొని చంద్రంవేపు చూచాడు. దీనంగా వెలుగుతున్న వాడి కళ్ళల్లోని కాంతి భయాన్ని, జాలిని వ్యక్తం చేసింది. అమాయకమైన వాడిముఖం సానుభూతిని, సహాయాన్ని అర్థిస్తున్నట్లు అనిపించింది.

మీ అవసరానికి కొంత డబ్బిస్తాను. సర్దుకోనండి కష్టాలలో ఎవరైనా ఆదుకొంటారు. అట్లాగని కుటుంబములో పరిశ్రమించే ప్రతి చిన్న కష్టానికి ఇతరుల సహాయాన్ని అర్థించటం అంత మంచిది కాదు"

కామయ్య ఏం మాట్లాడలేదు. శంకరం ఇచ్చిన డబ్బు తీసుకొని వెళ్ళిపోయాడు. తరువాత రెండు, మూడుసార్లు కామయ్య వచ్చి అడిగి నప్పుడు వివరాలేవీ అడక్కుండా శంకరం డబ్బిచ్చాడు. ఒకరోజు సుశీల వచ్చి "చీటికి మాటికి మానాన్నకి డబ్బెందుకిస్తారు మాష్టారూ"

శంకరానికి చుర్రున తగిలింది. చింత చచ్చినా పులుసు చావలేదన్నట్లు సుశీల మాట్లాడేసరికి సుశీల వేపు కొర కొర చూచాడు శంకరం. ఆ క్షణములో సుశీలని నమిలి మ్రింగేయాలన్నంత కోపం వచ్చింది. సుశీల అర్థం చేసుకొన్న దానిలా. "అదికాదు మాష్టారూ! మీరిచ్చిన డబ్బుతో మానాన్న రోజూ పుష్కలంగా త్రాగి వస్తున్నాడు. ఇది వరలో డబ్బు లేనికారణంగా అప్పు డప్పుడు త్రాగేవాడు" ఆ మాటతో శంకరానికి కొన్ని క్షణాలు నోటమాట పెగల్లేదు.

"మీరు ఒక విధంగా భావించుకొని ఇస్తే అది మరొక విధంగా ఖర్చవుతుంది" సుశీలే అన్నది.

"ఆలోచన చేయక పోవటం నాది పొరపాటు" తప్పుచేసిన వాడిలా తల దించుకొన్నాడుశంకరం.

"సిగ్గు పడవలసింది మేము మాష్టారూ!"

"సుశీల'

"ఔను మాష్టారూ! మా ఇంట్లో వుండి అద్దె ఇస్తూ మాపై ఇంత అభిమానాన్ని ప్రేమని కురిపించటం..." సుశీల మాటకి అడ్డు తగిలాడు శంకరం.

"దానేమున్నది సుశీ! మనిషికి మనిషి సహాయ పడకపోతే ఎలా?"

"మీరెంత మంచివారు మాష్టారూ" శంకరం విప్పారిన కళ్ళతో సుశీలకేసి చూస్తుండి పోయాడు.

సుశీలది గుండ్రని ముఖం, విశాలమైన కన్నులు, చిన్ని నోరు, సన్నని, ఎర్రని పెదవులు. నవ్వినప్పుడు సొట్టపడే గులాబి రేకుల్లాంటి బుగ్గలు. సుశీల సహజసిద్ధమైనసౌందర్యంతో మెరిసిపోతుంటే చూడటానికి తన రెండు కళ్ళు చాలవేమోనని పించింది శంకరానికి

"ఏమిటి మాష్టారూ! నాకేసి చూస్తున్నారు?" చిరునవ్వుని [illegible] అమాయకంగా అన్నది సుశీల.

'ఏమి లేదు." తల త్రిప్పుతున్నాడు శంకరం.

"దాస్తున్నారు"

"నిన్ను చూస్తుంటే ఒకటనిపిస్తుంది సుశీలా" ఆగాడు శంకరం.

"చెప్పండి."

"సృష్టిలో భగవంతుడు ఎవరికీ అన్యాయం చేయడు. కొందరికి డబ్బుని, కొందరికి తెలివితేటల్ని ప్రసాదిస్తే, మరికొందరికి అందాన్ని అడక్కుండానే అపురూపంగా దానం చేస్తాడు"

సుశీల నవ్వింది, మల్లెలు విరిసినట్లుగా అనిపించింది శంకరానికి.

"మీరు బలేగా చెప్తారు మాష్టారూ!" అంటూ సుశీల వెళ్ళిపోయింది.

తెల్లవారి సాయంత్రం శంకరానికి కాస్త నస్తీ చేసింది, మరునాటి ఉదయానికి మంచములోనుండి దిగలేకపోయాడు, అతి కష్టంమీద లేచి ముఖ ప్రక్షాళనం గావించేసరికి తల ప్రాణం తోక్కొచ్చింది. మెల్లగా చంద్రాన్ని పిలిచి డాక్టర్ని తీసుక రమ్మన్నాడు. ఈలోపులో సుశీల కాఫీపట్టుకొచ్చింది.

"త్రాగండి మాష్టారూ"

"వద్దు సుశీలా"

"రాత్రికూడా ఏం తినలేదని చంద్ర చెప్పాడు. త్రాగండి మాష్టారూ. శరీరంకూడా కొద్దిగా తేలిక పడ్డట్టు అనిపిస్తుంది." సుశీల బలవంతపెట్టేసరికి శంకరం మెల్లగాలేచి కూర్చొని కాఫీత్రాగాడు ఇంతలో డాక్టర్వచ్చి పరీక్షించాడు.

"ఏమంటారు?" ఆదుర్దాగా అడిగాడు శంకరం.

"మామూలు జ్వరమే. రెండ్రోజుల్లో తగ్గిపోతుంది." డాక్టర్ ఒక ఇంజక్షన్ ఇచ్చి రెండు మాత్రలు తరువాత కాఫీలోవేసి కలుపుకు త్రాగమని మళ్ళీ సాయంత్రంవచ్చి చూస్తానని చెప్పి వెళ్ళిపోయాడు. ఒకవేళ ఆకలివేస్తే ఒకరొట్టె తినమని చెప్పివెళ్ళాడు.

కాఫీ చేసుక త్రాగలేదు కానీ రొట్టెచేసుకొనే సత్తువ వున్నదా! నవ్వుకొన్నాడు శంకరం. సుశీల కాఫీగ్లాసు తీసుకొని వెళ్ళగానే జానకమ్మవచ్చి పరామర్శించి ధైర్యాన్నిస్తూ నాలుగుమాటలు చెప్పి వెళ్ళింది.

పదకొండుగంటలకి సుశీల కాఫీతెచ్చింది. త్రాగాలని లేకపోయినా మాత్రలకొరకైనా శంకరానికి త్రాగక తప్పిందికాదు. ఒకటి దాటేసరికి శంకరానికి ఆకలనిపించింది. రొట్టె చేసుకొని తినే ఓపిక, సత్తువ లేదనిపించింది. అలానే కాళ్ళు ముడుచుకొని పడుకొన్నాడు దప్పికవేసింది. పెదాలు ఎండి నాలుక పీకుతున్నట్లుగా అనిపించింది, అతి కష్టంమీద మెల్లగాలేచి కూజాలోనుంచి నీళ్ళు వంచుకొని త్రాగబోయాడు.

"ఏమిటి మాష్టారూ! నీళ్ళు త్రాగుతున్నారు" ఎత్తినగ్లాసు అలానే పట్టుకొని తలత్రిప్పిచూచాడు శంకరం. సుశీల విస్తరిలో రెండు రొట్టెలు పెట్టుకొని గడపముందు నుంచొన్నది.

"ఏమి తినంది నీళ్ళుత్రాగటం మంచిదికాదు మాష్టారూ" మంచం మీద విస్తరుంచింది. రొట్టెలు చూడగానే శంకరానికి నోరూర కొచ్చింది. రెండు రొట్టెలుతిని గ్లాసెడు నీళ్ళు త్రాగేసరికి కడుపు నిండినట్లు అనిపించింది శంకరానికి.

డాక్టర్ సాయంత్రం వచ్చి పరీక్షించి ఇంజక్షన్ ఇచ్చాడు. తెల్లవారి కూడా సుశీల రెండు రొట్టెలు, కాఫీ చేసుకతెచ్చి ఇచ్చింది. శంకరం వారించాలను కున్నాడు. కాని చేసుకొనే ఓపిక లేక ఊరికుండిపోయాడు. మూడవ నాటికల్లా జ్వరం తగ్గింది. నీరసం కొద్దిగా అనిపించినప్పటికీ తనే వండుకు తిన్నాడు, సుశీల ఆ రోజు సాయంత్రం పరామర్శించ వచ్చినప్పుడు శంకరం కృతజ్ఞత తెలుపుకొన్నాడు. దానికి సుశీల —" బలే వారు మాష్టారూ! నేనేం

# సంధ్య !

— శైలేంద్ర

విగళిత్ కబరీభరంలా
విహాయసం
వింత సోయగాలు విరబోసుకొంటోంది!
విచలత్ లహరీ ప్రరోహంలా
విపినాంతర పవనం విహరిస్తోంది!
మోడువారిన ప్రకృతి
మోసులెత్తటానికి నిరీక్షిస్తోంది!
పండు వెన్నెలలు
నిండు అమవసలు చూస్తూ
రేండిటి నడుమ
ఆర్పరాని అంగారాలతో పాటు
తూర్పుదిక్కు సింగారాలకు నెలవుగా
ఎన్ని అసుర సంధ్యలు
ఎందరి భవిష్యత్తులకు గీటురాళ్ళుగా నిలిచాయో ?!
మధుర స్మృతుల మల్లెపూల పందిరిలో
మందహాసాలు చేసిన గతాలు —
నిరీహాల ముళ్ళపొదల మాటున
నివ్వటిల్లే పళ్ళగుత్తులను చూపి ఆశపెట్టే ఆగతాలు—
ముడివడ్డ చిక్కు సమస్యల
వడిసేలల్లో చిక్కుకొన్న వర్తమానాలు —
మొరుడుగట్టే మొట్టికాయలతో పాటు
మొలక నవ్వు మకుటంపెట్టే క్షణాలను
ఎదలో ఎలా దాచుకొన్నాయో ?
ఏ పరిణామాలు కాచుకొని చూస్తున్నాయో ?
కాలవాహిని దాచిన బడబానల మెంతో ?
పూచిన రత్నద్యుతి ఎంతో ?
తీరంలో
తెగిన గాలిపటా లెన్నో ?
ఎగిరే విహంగా లెన్నో ?
నదీ సంద్రం సుడిగుండంలో మాసిన
నామరూపా లెన్నో ?
వెతలు నిండిన బ్రతుకు బండ్లు
గతుకు పుంతల్లో గమ్యం చేరే దెపుడో ?
కలుసుకోనేట్లు భ్రమకలిగించే
తరతమ భేదాల సమాంతర రేఖలు
కనువిప్పు గలిగించే దెక్కడో ?
తీండ్రించిన అసమానతలతో పాటు
గాండ్రించే అమానుషత్వాలకు
తీర్పు ఎలా ఉంటుందో ?
వక్రించిన సరళ రేఖల్ని
వ్యక్తిత్వాలెలా సరిదిద్దుతాయో ?!
సంధ్యారాగం సన్నగిలి తటస్థంగా జారుకొంది -
ఆ గత క్షణంలో
వెన్నెల విరబూస్తుందో చీకటి చుట్టుముట్టుతుందో అని
విస్తుబోయింది జగతి
వేచి చూస్తోంది మానవ ప్రకృతి !!

చేతాననీ? —" తేలిగ్గా అన్నది.

"నీకు అట్లాగే అనిపిస్తుంది సుశీలా! అయిన వారూ, ఆప్తులూ లేని చోట ఇటువంటి పరిస్థితిల్లో ఈ మాత్రం పరామర్శ దొరకటం నా బోటి ఉద్యోగస్తులకి కొండంత బలం ఇచ్చినట్టు అవుతుంది"

'అట్లాగనుకొంటే మీరు... తల వంచుకొన్నది సుశీల ఆ మాట పూర్తి చేయలేక ఆమె హృదయం అభిమానంతో నిండుకొన్నది

నిజం సుశీలా నాకూ అయినవారూ, ఆప్తులూ ఎవరూ లేరు. చిన్నప్పుడే అందర్నీ పోగొట్టుకొన్న నన్ను దూరపు మేనమామ దగ్గరికి తీసి ఇంత చదువు చెప్పించి వదిలి పెట్టాడు. ఎలాగో నానా తంటాలు పడి ఉద్యోగం సంపాదించు కొన్నాను. అందుకేనేమో ఏవరు అప్యాయత అనురాగం చూపినా నా హృదయం పొంగి పోతుంది" ఆ మాట అంటూంటే శంకరం గొంతు బొంగురు పోయింది. కనుకొనుకుల్లో లీలగా నీరు నిలిచింది సుశీల ఏం మాట్లాడలేదు. శంకరం కేసి కరుణా పూరితమైన దృక్కులతో చూస్తూ నిలుచుండి పోయింది.

* *

తరువాత కామయ్య రెండు- మూడుసార్లు ఇంటికొచ్చినప్పుడు శంకరాన్ని డబ్బు అడిగాడు. సుశీల అన్నదని కాక పోయినా శంకరం ఇవ్వలేకపోయాడు నిజానికి అతని వద్ద అప్పుడు డబ్బు లేదు. అతను వెళ్ళిన తర్వాత తెలిసింది పొలం తెగనమ్ముకొని డబ్బు తీసుకెళ్ళాడని. జానికమ్మ 'లబో దిబో' మని నెత్తీ - నోరూ బాదుకొన్నది. సుశీల ఎంత బ్రతిమలాడినా ఊరుకొనలేదు. సాయంత్రం స్కూల్‌నుంచి శంకరం వచ్చేంత వరకూ పచ్చిమంచినీళ్ళన్నా ముట్టలేదు. ఇంటిల్లిపాదీ దిక్కు చచ్చిన ముఖాలు చూస్తుంటే శంకరం మనస్సు అదోలా అయింది. శంకరాన్ని చూచి జానికమ్మ యింకా స్తబిగ్గరగా గోంతెత్తింది. "అయింది మాష్టారూ! అంతా సర్వనాశనమయింది. నా పిల్లలకి అడుక్కుతినే పరిస్థితి ఏర్పడింది. ఇల్లు అమ్మి పొలం నిలపాలనుకొన్నాను. ఏ చెట్టు క్రిందనో కాలంగడిపి పిల్లలకాధారం వుంచాలనుకొన్నాను. ఏముంది? నా బిడ్డలకిప్పుదేముంది??' ముఖానికి చేతులు కప్పుకొని దిగ్భ్రళ్ళిపోయింది.

జానికమ్మని ఊరుకోనబెట్టేసరికి శంకరానికి ముచ్చెమట పోసింది, సుశీలని మందలించి అప్పటి కప్పుడు అన్నం వండించి తల్లీ - పిల్లలచేత నాలుగు మెతుకులు కొరికించాడు.

తెల్లవారినుంచి జానికమ్మ పనిలోనికి దూరింది. ఆమె ముఖంలో ఏమాత్రం కళలేదు. దారితప్పిన బాటసారిలా దిగులుపడసాగింది.

పదిహేనురోజుల తరువాత కామయ్య ఇంటికొచ్చాడు. ఒక్కడు కాదు. తోడు మరో ఇద్దరున్నారు. స్కూల్‌నుంచి వచ్చిన శంకరం తలుపు తీసుకొని లోనికి వెడుతుంటే కామయ్య పిలిచాడు. శంకరం అలానే తలుపువేసివచ్చి వరండామీది మంచములో కూర్చున్నాడు. కొత్తగావున్న వారిద్దరిలో ఒకతనికి బాగా వయస్సుమళ్ళింది. నలుపులో బొద్దుగావుండి బుర్రమీసాలు పెంచాడు. తల అక్కడక్కడ నెరిసింది. రెండవ అతడు బక్కగావుండి పాతిక సంవత్సరాల లోపుంటాయి. గడపనానుకొని కూర్చున్న జానికమ్మ వొడిలో మురళి కూర్చుని వున్నాడు. పిలిచిన విషయం అర్థంకాని శంకరం కామయ్యవేపు చూచాడు. ఆ క్రొత్త వారిద్దరికి శంకరాన్ని పరిచయంచేసి పొడిగా దగ్గి- "అమ్మాయి పెళ్ళి సంబంధానికొచ్చారు. అతనే చేసుకొనేది" బుర్రమీసాల ఆసామిని చూపించాడు కామయ్య. ఆ బుర్రమీసాల ఆసామి గుబురుగా

నవ్వాడు. శంకరం ఒక్క క్షణం తెల్లబోయాడు. కామయ్యకి మతిగాని పోలేదుగా? చేసుకొనే ఆ పెద్ద మనిషికైనా బుద్ధుండక్కర్లా?

'ఏమంటారు?" కామయ్య అడిగాడు.

కామయ్య అంత సూటిగా అడిగేసరికి శంకరం ఏం చెప్పలేకపోయాడు. నూరు అబద్ధాలాడైనా ఒక పెళ్ళి చేయమన్నారు. "మీ ఇష్టం" అన్నాడు శంకరం జానికమ్మకేసి చూస్తూ వర్షించబోయే మేఘంలా ధుమ ధుమలాడుతుంది జానికమ్మ ముఖం

మరి కాసేపు వాళ్ళు పెళ్ళి విషయాలు మాట్లాడుకున్నారు 'మంచి రోజుచూచి ముహూర్తంపెట్టించి పంపమని' చెప్పి వాళ్ళెళ్ళిపోయారు.

వాళ్ళు లేచి వెళ్ళిన లగాయితునుంచి ఇంట్లో ఆలు మగలిద్దరికి వాగ్యుద్ధం ప్రారంభమైంది. అది కాస్త చిలికి చిలికి రాత్రి పన్నెండు గంటలకి ఉధృతమైంది

నువ్వు లక్ష చెప్పు. నేను మాత్రం ఒప్పుకోను. ప్రాణం తీసినాసరే, చూస్తూ చూస్తూ నాబిడ్డ గొంతు కోయను" స్థిరంగా అన్నది జానికమ్మ.

"మళ్ళీ మొదటికొచ్చావ్. నేనేం చేయను? ఎవరిని సంప్రదించినా వేలకి వేలు కట్నాలూ - కానుకలూ అడుగుతున్నారు." పచార్లు చేస్తున్న వాడల్లా ఆగి అన్నాడు కామయ్య.

'అలా అని ముసలి సంబంధాలు చెడిన ముసలాడికా నాబిడ్డనిస్తావూ" నోరు నొక్కుకొన్నది జానికమ్మ

"ఇస్తేనేం? అహం ... అతనికేం తక్కువైందనీ - బోలెడంత ఆస్తి వున్నది. పెద్దవాడూ. వరించి వస్తున్న ఈ సంబంధాన్ని వద్దనకు జానీ" బ్రతిమిలాడే ధోరణిలో అన్నాడు కామయ్య.

"అయినా అంత ముసిలాడికి..." జానికమ్మ గొంతు పూడ్చుకపోయింది.

'అతను ముసిలాడనే' రెట్టించాడు కామయ్య జానికమ్మ ఏం మాట్లాడలేదు. "ఏదో కొంరదిగి బుట్ట మీసాలు పెంచినంత మాత్రాన, మూడు పదులు నిండనిక్కర్రాదు ఏదో అతని అదృష్టం బావులేక చేసుకొన్నవారు చెడిపోయారు కానీ" - కామయ్య మాటల్ని త్రుంచివేస్తూ అన్నది జానికమ్మ. "మీరు వాకన్నలు మూసి. నలుగురినోరు నొక్కినంత మాత్రాన చేసుకొని అనుభవించే అమ్మాయి అనుభవాల్ని మూయలేరు, దాయనూలేరు. బంగారుకత్తెర అనిమెడ నరుక్కొంటామా? లేనివాడైనా సరే. ఈడు జోడు చూచి ఇచ్చివేయండి. నాకభ్యంతరం లేదు' జానికమ్మమాటలు విన్నట్టుగాలేదు. కామయ్య బిగ్గరగా నవ్వి- "ఏదో ఆలివని అడిగినంతమాత్రాన సలహా యిచ్చావు, ఎవరిక్కావాలి. పిచ్చోడిసలహా నాకు ఈసంబంధం నచ్చింది. పెళ్ళి జరిగి తీరుతుంది. జానికమ్మ లేచి మంచొన్నది. మనిషి కోపములో నిలువెల్లా వొణికి పోయింది.

"ఇన్ని రోజులు నువ్వు ఆడింది ఆటగా, పాడింది పాటగా వచ్చింది. ఏం చేసినా ఊరుకొనబట్టే సంసారాన్ని ఇలా సర్వనాశనం చేశావు. దీనికి నాబిడ్డల జీవితాల్ని కూడా సర్వనాశనం చేయాలని చూస్తున్నావు. యింకా వాళ్ళనెందుకు ఏడిపిస్తావు?"

"జానీ" కప్పునెగిరిపోయేలా అరచాడు కామయ్య

నోరు విప్పుతున్నావు?"

"నిజం మాట్లాడితే ఎందుకలా నిప్పులా మండిపోతావు?"

"అదే వద్దంటాను. గొంతు చించుకోవద్దంటాను. నా ఆస్తి. నా ఇష్టం వచ్చినట్లు చేసుకొంటాను. మధ్య నువ్వెవరూ అడిగేందుకూ?"

'కట్టుకొన్న భార్యని కనుక కలుగ జేసుకొనవలసి ఏస్తుంది"

"భార్యనని చెప్పుకోవటానికి సిగ్గులేదూ"

"ఎందుకు?"

"నా ఎదురుగా నిలువబడి వాదన చేస్తున్నందుకు'

"వాదన చేయక పోబట్టేగా సంసారాన్ని ఇలా తగలేశావ్"

"ఏం చేశాను" తల ఎగురవేస్తూ అడుగు ముందుకి వేశాడు కామయ్య

"ఇంకేం చేయాలి' అక్కసుగా అన్నది జానికమ్మ.

"ఏమేయ్ ఊరుకొన్న కొద్ది ఉడుకెత్తిపోతున్నావు. ఏం చేశానే అంజ . ముం..." పట్టరాని కోపముతో జానికమ్మ జుట్టందుకొని నాలుగు దెబ్బలు వేసి త్రోశాడు. ఆ ఊపుని నిగ్రహించుకొనలేక విసురుగా వెళ్ళి జానికమ్మ గోడకి గుద్దుకొన్నది "అమ్మా" అంటూ ఒక్కసారిగా పిల్లలు తల్లిని చుట్టుకొని బావురుమన్నారు. ఆ ఏడ్పు విని శంకరం పరుగెత్తుకొచ్చాడు. కామయ్య అడ్డుపడుతున్న పిల్లల్ని లాగేసి జానికమ్మమీదికి ఉరుకుతున్నాడు, జరగబోయే దృశ్యాన్ని ఊహించిన శంకరం ఎరుగునవెళ్ళి కామయ్యని వాటేసుకొని ఆపాడు. దెబ్బతిన్న బెబ్బులిలా కామయ్య గాండ్రించాడు.

తొందరపడకండి కామయ్యగారు"

మాష్టారూ"

'మాట'

"ఏమిటి?" కటువుగా అన్నాడు కామయ్య.

"పిల్లలపై తల్లి - దండ్రుల కిద్దరికీ సమానమైన బాధ్యత వుంటుంది. వాళ్ళ భవిష్యత్తు తీర్చిదిద్దే విషయములో ఇద్దరూ సమానమైన స్థానాన్ని పంచుకొంటారు. పెళ్ళంటే ఒకటి - రెండురోజుల సమస్యకాదు. పిల్ల పిల్లతరం అంటిపెట్టుకొని వుండేది. ఆలుమగలిద్దరూ ఆలోచించుకొని తీసుకొనే నిర్ణయం ప్రతీది విజయవంతమవుతుంది." ఒక్కక్షణం ఆగి కామయ్య ముఖములోనికి చూచాడు శంకరం, కామయ్య కాస్త నిదానంగా వింటున్నాడనిపించింది. శంకరం ఒక్కక్షణం శ్వాసతీసుకొని తిరిగి చెప్పుకుపోసాగాడు.

"పిల్లలకి వయస్సుతోపాటు కొన్ని ఊహలూ. ఉద్దేశ్యాలూ ఏర్పడతాయి. పెద్దవాళ్ళు అది గుర్తించాలి వాళ్ళ విషయములో నిర్ణయం తీసుకొనేముందు వాళ్ళ అభిప్రాయం కూడా తెలుసుకోవటం మంచిది. రేపు ఏం జరిగినా వాళ్ళే పూర్తి బాధ్యత వహిస్తారు." చెప్పటం ముగించి ఆతృతగా కామయ్య ముఖంమీది భావం గుర్తించ ప్రయత్నించేడు శంకరం. కామయ్య కొద్దిగా చిరాకు వ్యక్తం చేస్తూ - "ఏది మాష్టారూ, కట్టుకొన్న భార్యే ముందుగా కాలడ్డువేస్తుంటే జానికమ్మకేసి కొరకొర చూస్తూ అన్నాడు కామయ్య

జానికమ్మ కళ్ళుమూసుకొని గోడనానుకొని పడుకొని వున్నది. సుశీల తల్లి కణతలు రాస్తుంది. పిల్లలిద్దరూ తల్లికి దగ్గరగా కూర్చొని సన్నగా ఏడుస్తున్నారు.

"ఈవిషయంలోమటుకు నిదానంగా వ్యవహరించుకోండి కామయ్యగారు."

"అంతేనంటారా" తల ఊపాడు శంకరం. కామయ్య ఏం మాట్లాడలేదు. గదిచేరిన శంకరానికి ఎంతకూ నిద్రపట్టలేదు. జానికమ్మ అసలే కొద్దిగా నలత మనిషి. దానికితోడు సంసారం చెడిందన్న దిగులు. భవిష్యత్తులో బిడ్డలేమైపోతారోనన్నభయం వీటితోడుగా సుశీల పెళ్ళి. గుండెలమీది కుంపటి మండుతూ మనువెప్పగా అహర్నిశలు దహించివేస్తున్న సమస్య ఆలోచిస్తూముందు...ఆ కుటుంబం అలాఎప్పుడు నిద్రపోయాడో శంకరానికే తెలియదు.

తెల వారినుంచి జానికమ్మ మంచములో పడింది. మూడురోజులు గడిచినా ఏమాత్రం తగ్గుముఖంలేదు. ఊరిడాక్టర్ వచ్చి మందులూ - ఇంజక్షన్లూ ఇచ్చి వెళ్ళుతూనే వున్నాడు.

నాలుగవరోజు జానికమ్మ పరిస్థితి మరింత దిగజారింది. శంకరానికి ఏం చేయాలో తోచలేదు. పట్నం తీసుకెళ్ళటానికి జానికమ్మ ససేమిరా ఒప్పుకొనలేదు. పిల్లలందరూ నెత్తురుచచ్చిన ముఖాలతో తల్లి చుట్టు గుమికూడారు, ఇరుగు - పొరుగువారు ఏనాడూ ఆ ఇంటినిగురించి పట్టించుకోలేదు. మధ్యాహ్నం డాక్టర్ పరీక్షించి వెళ్ళుతూ అన్నాడు. మానసికంగా బాధపడేమనిషి ఆరోగ్యాన్ని పుంజుకొనలేదు" శంకరానికి నిజమేననిపించింది. కానీ దానికి ఎవరేం చేయగలరు అక్కడికీ ధైర్యాన్నిస్తూ ఎన్నో విషయాలు చెప్పుతూ వచ్చాడు. ఆలోచిస్తూ వరండామీద పచార్లు చేస్తున్న శంకరం దగ్గరికి సుశీల వచ్చింది." డాక్టర్ ఏమన్నాడు?" మెల్లగా హీనస్వరంతో అడిగింది. శంకరం సుశీలమొఖంకేసి పరిశీలనగా చూచాడు సుశీల ముఖములో కళ లేదు. కన్నుల్లో కాంతి లేదు. పీక్కుపోయిన ముఖం మీదికి చెల్లా చెదురుగా పడ్డ వెంట్రుకల్ని పైకి ఎగత్రోసుకొనే ఓపిక, సత్తువ లేని దానిలా కనిపించింది. చూస్తూండగానే ఆమె కన్నుల్లో నీరు నిండుకొన్నది.

'ఫర్వా లేదన్నాడు'

"నిజంగానా మాష్టారూ?" సుశీల ముఖం ఓ క్షణం వెలిగింది.

ఆ సాయంత్రం జానికమ్మ పరిస్థితి మరింత విషమించింది. శంకరం వెళ్ళి పదినిమిషాలగ్గానీ ఆమె కళ్ళు తెరవలేదు, శంకరం ఏదో మామూలుగా ధైర్య వచనాలు చెప్పబోయాడు, జానికమ్మ అడ్డు పడింది

"లేదు మాష్టారూ. నేను బ్రతకను" ఆమె కంఠములో నిరాశ ధ్వనించింది కళ్ళల్లో పొంగిన నీరు కనుకొనుకుల ద్వారా జారింది.

"అట్లా అనకండి" శంకరం ఏదో నర్ది చెప్ప

వేసినా ఏంలేదు. ఉప్పుపాతర వేసి తొక్కినా ఏం లేదు. ఒక్కొక్క అడుగు ముందుకేస్తూంది.

అంతటితో నీ దాహం, కోరిక ఆరుతుందా? తీరుతుందా? ప్రాణంలో ప్రాణం రక్తాన్ని పంచుక పుట్టిన బిడ్డల, పసికూనల బ్రతుకులు బ్రద్దలుచేసావ్. జీవితములో ఎవరూ ఎదురులేరని ఆశావ్, పాడావ్. మగవాడినన్న నీ మూర్ఖత్వానికి, పశుత్వానికి హద్దు లేకుండా పోయింది. చూడు ..బాగా కళ్ళు చించు కుని చూడు. నీకు తెలిసిన వాళ్ళందరూ...భగభగ మంటలు...భుగ భుగ మంటలు...పొగలు సెగల మంటలు...కాలుతున్న ఆకారాలు. కదులుతున్న ఆకారాలు...కాలువాసన...ఎవరూ...? జీవితములో చేసిన దానికి విలవిల్లాడుతూ గిల గిల తన్నుకుంటూ మింటినంటే సమిధల శయ్యమీద కొన్ని క్షణాలు. పేకాటలో జీవితాన్ని వెచ్చించి కట్టుకొన్న భార్యని తిట్టి, కొట్టిన అమరయ్య...నిషాలో మునిగితేలుతూ నందనంటి సంసారాన్ని పాడుచేసి ఆలు బిడ్డలకి అడుక్కుతినడం నేర్పిన రమణయ్య ... ముసలి తనములో మూడవ సంబంధం చేసుకొని ముక్కు పచ్చలారని పిల్లని ముండని చేసిన కామాంధుడు కనకయ్య...మీరు...కామయ్య ఆగాడు. యింకా ఎందరూ...? జీవితములో చేయవలసిన బాధ్యతల్ని విస్మరించి ప్రవర్తించిన తప్పిదాలకి శిక్ష...ఆత్మ వంచాయిషీ అడుగుతూ, సంఘర్షణ లేపుతూ, విల విల్లాడుతూ, గిల గిల తన్నుకొంటూ, మింటినంటె సమిధల శయ్యమీద...కఠినంగా పొందుతున్న శిక్ష. నువ్వూ అనుభవించక తప్పదు." అంతవరకూ బిందులు త్రొక్కుతూవున్న జానికమ్మ పిడికిలి బిగించి ముందుకి దుమికింది.

"మాష్టారూ!" బిగ్గరగా అరిచి కప్పలా కూలాడు కామయ్య.

* * *

ఒకటి. రెండూ, మూడు... నెల రోజులు గడి చాయి ...కామయ్య పూర్తిగా మారిపోయాడు. అతని ప్రతి పని, మాటలలో పిల్లల భవిష్యత్తుని గురించి వ్యక్తంచేయ సాగాడు,

ఆ రోజు సాయంత్రం —

"మాష్టారూ" చేతులు రెండు జోడించి ఎదు రుగా నిలుచున్నది సుశీల. శంకరం ఒక్క క్షణం తెల్లబోయాడు.

"ఏమిటీ!"—

మీరు మనుషులుకాదు మాష్టారూ. మా పాలిట అవతరించిన దైవ స్వరూపులు. మా కుటుంబము లోని కష్టాల్ని పంచుకొనిచివరికి మా నాన్ననుకూడా మార్చగల్గారు"

"ఓ అదా! అందులో నేను చేసిందేముంది! నిజానికి నేను చెప్పిన దానికంటే ఎక్కువగా శ్మశానములో నువ్వే మీ అమ్మలా వేషం వేసుకుని నటించకల్గావు. అందుకు నిన్నభినందిం చాలి. బాగా త్రాగించి మీ నాన్నతో ఆడిన నాటకం విజయవంతమైంది." నవ్వాడు శంకరం.

"లేదు మాష్టారు! మీరు మాపై చూపిన ప్రేమా నురాగాలు జన్మలో మరువలేనివి. మా కుటుంబం మొత్తం మీకు ఋణపడి వున్నది మాష్టారు." అని అంటూంటె కృతజ్ఞతా పూర్వకమైన ప్రేమతో ఆమె కన్నులు నిండుకొన్నాయి.

"అయితే. ఆ ఋణం విముక్తి అయ్యే మార్గం కూడా వున్నది"

"చెప్పండి మాష్టారూ! నా ప్రాణాల్ని ధార పోసైనా తీర్చుకొంటాను." కళ్ళు రెపరెపలాడించి ఒక అడుగు ముందుకి వేసింది సుశీల.

"ప్రాణాలదాకా అవసరంలేదు" నవ్వాడు శంకరం

"పొండి మాష్టారూ హాస్యం పట్టిస్తున్నారు" నిజం సుశీలా! మీ నాన్నగారితో ఇదివరకే మాట్లాడి వుంచాను. మరి నువ్వు సిగ్గుపడకుండా చెప్పాలి. నన్ను పెళ్ళిచేసుకోవటం నీకిష్టమేగా!" సుశీల శంక రాన్ని చూస్తూ ప్రతిమలా నిలుచుండిపోయింది.

"చెప్పవేం సుశీలా" సుశీలభుజంపై చెయివేసి కదిపాడు శంకరం.

"పొండి మాష్టారూ" పరుగుతీయ బోయింది సుశీల. అది గమనించి శంకరం వొడుపుగా నమిట అందుకొన్నాడు.

"ఎక్కడికిపోతావు సుశీ! నీ మెడలో మూడు ముళ్ళువేసి ..." దగ్గరికి లాక్కొన్న శంకరం గుండెలపై గువ్వపిట్టలా ముడుచుక పోయింది సుశీల.

★

# విశేషాలు సశేషాలు

## ప్రమాద భరితమైన ఉద్యోగం

అమెరికాలో పోలీసు ఉద్యోగమంత ప్రమాదమైనది యింకొకటి లేదు ప్రస్తుతం. నేరస్థుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల సంఖ్య 1971 లో 25 శాతం పెరిగింది. మొత్తానికి 1962 నుంచి 1971 లోపుగా 720 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు.

## కొత్తరకం బెదిరింపు

లండన్‌లోని కంపెనీలలో పనిచేసే ప్రైవేటు సెక్రటరీలు తమ జీతాలు పెంచమని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో కొత్తేమి లేదు. కాని తమ కోర్కెల సాధనకోసం వారు యజమానుల్ని కొత్త రకంగాబెదిరించారు. ఫోన్‌కాల్స్ వచ్చినప్పుడు నిజం తప్పించి ఇంకేమీ చెప్పం పొమ్మన్నారు. యజమానుల కోసం, వారిగురించి బయటవారికి అబద్ధాలు చెప్పేబదులు 'మా యజమాని పొట్ట పగిలే టట్లు సుష్టుగాభోజనంచేసి గుర్రుపెట్టి నిద్రపోతున్నారనో, లేదా ఆఫీసులో లేరని చెప్పమంటున్నారనో, లేదా మిమ్మల్ని యిప్పుడు చూడాలనుకోవడం లేదనో' చెబుతామని బెదిరిస్తున్నారు. మరి ఏమవు తుందో చూడాలి.

## 'తీరని కోరిక'

మిలాన్‌లో ఓ లక్షాధికారికి కొన్లు అంటే మహా పెడ్డ అసహ్యం. ఆయన చనిపోయేముందు తన స్థిరాస్తులన్నీ గుర్రపు బగ్గీల యజమానులకు చెంద టట్లు విల్లువ్రాసి కన్నుమూశాడు. మిలాన్‌లో ముగ్గు రంటె ముగ్గురే గుర్రపు బగ్గీల యజమానులు వున్నారు. ఆ గుర్రపుబగ్గీల యజమానులకు ఆయన ఆస్తి చేతికిరాగానే మెండపరెళ్ళి గంగరా కొన్లు కొనే సారు పాపం! చచ్చి ఏ లోకంలో వున్నాడోగాని ఆయనకోరిక తీరలేదు.

## "పైపు కాల్చడంలో రికార్డు"

పైపు ఎవరు ఎక్కువసేపు కాల్చగలరు అన్న విషయంపై బ్రిటన్‌లో పోటీలు జరుగుతూ వుంటాయి. ఈమధ్య జరిగిన పోటీలో హెరాల్డ్ హాన్‌కాన్ అన్నఆసామి 107 నిమిషాల 58 సెకన్ల పాటు పైపుకాల్చి ఛాంపియన్‌షిప్ గెల్చుకున్నాడు. ఆయన పైపు యింత దీర్ఘకాలంపాటు కాల్చి 1000 పౌండ్లు గెల్చుకున్నాడు. ఇంతకీ చెప్పొచ్చే విషయం ఏమిటంటే, ఈయనకు యిందులో పెద్ద పరిచయం లేదు. గత సంవత్సరం ఒకసారి మాత్రమే పైపు కాల్చాడట!

## "దురదృష్టవంతుడు"

బ్రూక్లిన్‌లో (న్యూయార్క్) ఓ పెద్దమనిషి ఆఫీసు అయిపోయినతరవాత చక్కగా తలవంచు కుని బుద్ధిగా యింటికి వస్తూండగా కొంతమంది దొంగలు ఆయన్ను బెదిరించి దగ్గిరున్న 240 డాలర్లను లాక్కొని పారిపోయారు. ఆనక జేబులు తడుముకుంటే ఏముంది? ఒక్క సెంటు కూడా లేదు. బస్సెక్కి రావడానికి. ఆ దారమ్మట పోతున్న ఓ పోలీసు కారుని ఆపి తన గోడు వినిపించుకొని 35 సెంట్లు అప్పుపుచ్చుకున్నాడట! బస్సెక్కడానికి బయలుదేరుతోంటే ఇంకో దొంగల గుంపు ఆయన మీద పడి వున్న 35 సెంట్లు కూడా లాక్కు పోయారట! హార్నీ! దురదృష్టమంటే యిదే గావోసు!!

## "కుక్కపు విలువ"

రోగి పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుంది. గుండె జబ్బు. ఇంతలో అంబులెన్స్ హడావుడిగా ఆక్సిజన్ సిలిండర్‌తో వచ్చి గుమ్మం ముందు ఆగింది, రోగి ప్రాణం రక్షించబడింది. దీనికంత టికీ అయిన ఖర్చు 25 డాలర్లు. ఈ సంఘటన న్యూయార్క్‌లో జరిగింది. రోగి ఎవరో కాదు ఓ పెంపుడు కుక్క. కాని న్యూయార్క్‌లో రోగుల ఆసుపత్రిలో చేరాలంటే వారాల తరబడి వేచి వుండాలి. అంతేకాదు వారికి రోజుకు 70-100 డాలర్లు ఖర్చు అవుతుంది. అమెరికాలో కుక్కలు పెట్టిపుట్టాయన్నమాట!

★